ప్రజా విశ్వంభర V3 NEWS

# ఈనెల 19 నుండి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

## జిల్లాలోని అన్ని కుటుంబాలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపు

**విశ్వంభర,సూర్యాపేట:** కుటుంబంలో ఆర్జించే వ్యక్తి చనిపోతే కుటుంబానికి అండగా ఉండాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం" ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని" అమలు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. జిల్లాలోని అన్ని కుటుంబాలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు అర్హత ఉందని, ఈనెల 19 నుండి వచ్చే నెల 20 వరకు ఆన్లైన్ ద్వారా "ఇందిరమ్మ కుటుంబ జీవిత పథకానికి" దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునే వ్యక్తి కుటుంబాన్ని పోషించే వ్యక్తి అయి ఉండాలని, 18 నుండి 59 సంవత్సరాల లోపు వయసున్న వారు అర్హులని, కుటుంబంలో పోషించే వ్యక్తి మరణించినట్లయితే ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు, కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులకు గురి కాకుండా భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. వయసు దృవీకరణకు ఆధార్ కార్డు సమర్పించాల్సి ఉంటుందని, పేద ధనిక తేడా లేకుండా ప్రతి కుటుంబం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కుటుంబాన్ని పోషించే వ్యక్తి భీమా పొందే వ్యక్తిగా ఉంటారని, కుటుంబంలోని వారు సభ్యులుగా ఉంటారని ఒకరి కంటే ఎక్కువ నామినీలు ఉండవచ్చని, అయితే కుటుంబ పెద్ద నామినీ పేర్లు సమర్పించాల్సి ఉంటుందని, కుటుంబ పెద్ద చనిపోతే 5 లక్షల రూపాయల జీవిత బీమా అందుతుందని తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ఎలాంటి చార్జీలు, ఫీజులు ,ప్రీమియం లు చెల్లించాల్సిన అవసరం లేదని,కేవలం దరఖాస్తు చేసుకుంటే సరిపోతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. రేషన్ కార్డు ,ఆధార్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోవచ్చని, రేషన్ కార్డు లేని వారు కూడా ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని తెలిపారు. ఈనెల 19న రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకం ప్రారంభమవుతుందని, వచ్చేనెల 20 వరకు ఈ పథకం కింద ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని, ఇందుకు ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయంలో అలాగే మున్సిపల్ వార్డు కార్యాలయాలలో దరఖాస్తులు తీసుకోవడానికి ఏర్పాటు చేయాలని అదేశించారు. ప్రతి కేంద్రంలో ఒక సెంటర్ ఇన్చార్జి ని నియమించాలని, ఆన్ లైన్ లో నమోదు చేసిన వివరాలను ఎప్పటికప్పుడు పోర్టల్ లో నమోదు చేయాలని, 3 నుండి 4 క్లస్టర్లు కలిపి ఒక సూపర్వైజర్ ఉంటారని , వీరు



గ్రామపంచాయతీ వారిగా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం ఆన్లైన్ దరఖాస్తులలో రేషన్ కార్డు ఆధారంగా ముందుగానే వివరాలన్నీ నమోదు చేయబడి ఉంటాయని, ఈ పథకం కింద దరఖాస్తుల వివరాలను. ఆన్లైన్లో నమోదు చేసేటప్పుడు జాగ్రత్తగా పరిశీలించాలని, అయితే కుటుంబంలో పోషించే వ్యక్తి, అలాగే నామిని వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని, నామిని మైనర్ అయినట్లయితే బీమా పొందే వ్యక్తి సమ్మతించిన వారిని నామినిగా ఏర్పాటు చేయొచ్చని స్పష్టం చేశారు. అప్లికేషన్ తో పాటు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు జత చేయాలని, వీటన్నిటిని మొబైల్ యాప్ లేదా వెబ్ పోర్టల్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందని, హార్డ్ కాపీలు ఎంపీడీవో కార్యాలయంలో భద్రంగా ఉంచాలని ఎంపిడిఓ లను ఆదేశించారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి దరఖాస్తు చేసే వారి కి సంబంధించి ఇటీవల ఫోటోలు కానీ లేదా ఎలాంటి డిక్లరేషన్ కానీ తీసుకోవాల్సిన అవసరం లేదని, అప్లికేషన్, రేషన్ కార్డు, ఆధార్ ఉంటే సరిపోతుందని తెలిపారు. గ్రామాలు, మున్సిపాలిటీలలో ఇందిరమ్మ కుటుంబ జీవితా భీమా పథకం గురించి ప్రతి కుటుంబానికి తెలియజేయాలని, ముందుగానే గ్రామాలలో టామ్ టామ్ వేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ భీమా పథకం కింద దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నవంబర్ 19 నుండి డిసెంబర్ 20 వరకు పూర్తి చేయాలని, మండల ప్రత్యేక అధికారులు ఈ పథకాన్ని ప్రతిరోజు స్వయంగా పర్యవేక్షించాలని, జిల్లాజ వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలలో ఒకేసారి ప్రారంభం కావాలని చెప్పారు. సూపర్వైజర్ అధికారులుగా ఎంపీడీవో, ఎంఈఓ, తహసిల్దార్, ఏఈపిఆర్, ఆర్డబ్ల్యూఎస్, ఎంపీవోలు ఉండాలని ఆయన స్పష్టం చేశారు.అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, జడ్పీ సిఈఓ శిరీష, సిపిఓ కిషన్, మున్సిపల్ కమీషనర్ హనుమంత్ రెడ్డి, డిఎల్పీవో తదితరులు ఉన్నారు.

# సైబర్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

## ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ ఉత్తమ వైద్యులుగా ఎదగాలి: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**విశ్వంభర, సిరిసిల్ల :** ప్రస్తుత డిజిటల్ యుగంలో విద్యార్థులు సోషల్ మీడియా, ఆన్‌లైన్ వేదికలను వినియోగించే సమయంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచించారు. ఆన్‌లైన్‌లో పరిచయమైన వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం, ఫొటోలు, కుటుంబ వివరాలు, ఓటీపీలు, బ్యాంకింగ్ సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోవద్దని అన్నారు. వైద్య విద్యార్థులు ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ వైద్యులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.మంగళవారం జిల్లా పరిధిలోని మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థుల కోసం నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా ఎస్పీ పాల్గొని సైబర్ నేరాలు, ర్యాగింగ్, మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి గంజాయి, ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో కనిపించే ప్రతి సమాచారాన్ని నిజమని నమ్మవద్దని, తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు, మెసేజ్‌లు, అనుమానాస్పద లింక్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరగాళ్లు నకిలీ ఉద్యోగ ప్రకటనలు, బహుమతుల ఆశలు, ఫేక్ సోషల్ మీడియా ఖాతాలు, ఆన్‌లైన్ గేమింగ్, డిజిటల్ అరెస్ట్ తదితర మార్గాల్లో విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇలాంటి అనుమానాస్పద సమాచారం లేదా ఆన్‌లైన్ వేధింపులు ఎదురైతే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్‌ను చెడు మార్గాలకు కాకుండా విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు, మంచి పనులకు ఉపయోగించుకోవాలని హితవు పలికారు.కళాశాలల్లో సీనియర్లు, జూనియర్లు అనే తేడా లేకుండా విద్యార్థులంతా స్నేహపూర్వక వాతావరణంలో విద్యను అభ్యసించాలని ఎస్పీ సూచించారు. ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తుందని హెచ్చరించారు. తెలంగాణను మాదకద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలనే ప్రభుత్వ లక్ష్య సాధనలో



ప్రతి విద్యార్థి భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. వైద్య విద్యార్థులు తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కష్టపడి చదివి ఉత్తమ వైద్యులుగా ఎదగాలని, కళాశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కళాశాల యాజమాన్యం విద్యార్థుల ప్రవర్తన, నడవడికపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ర్యాగింగ్‌కు గురైన విద్యార్థులు వెంటనే కళాశాలలో ఏర్పాటు చేసిన యాంటీ ర్యాగింగ్ కమిటీ దృష్టికి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, ట్రిపుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్‌కు దూరంగా ఉంటూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. విద్యార్థినుల భద్రత కోసం జిల్లా షీ టీం పకడ్బందీగా పనిచేస్తోందని, ఎలాంటి వేధింపులు ఎదురైనా వెంటనే షీ టీం నంబర్ 87126 56425కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. అనంతరం వైద్య విద్యార్థులు గంజాయి, మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ స్కిట్ ప్రదర్శించారు. ఈ ప్రదర్శన ద్వారా తోటి విద్యార్థుల్లో మత్తు పదార్థాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, కళాశాల అధ్యాపకులు, సైబర్ ఆర్ఎస్ఐ జునైద్, సైబర్ సిబ్బంది గంగారెడ్డి, మహేష్, కిట్టు, అభిషేక్, విజయ్‌తో పాటు వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్లడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**విశ్వంభర,పరిగి:** పట్టణంలో కే ఏ ఆర్ ఫంక్షన్ హాల్ లో పరిగి మున్సిపాలిటీ, మండల పరిధిలోని783 మంది లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ...పెన్షన్ పథకంలో అవినీతికి తావులేదు ఎవరైనా రాజకీయ నాయకులైన, అధికారులైన పెన్షన్ ఇప్పిస్తామని డబ్బులు అడిగితే సహించేది లేదు అన్నారు.అర్హతే ప్రామాణికంగా, ఎలాంటి అవినీతి, రాజకీయ ఒత్తిళ్లు లేకుండా పారదర్శకంగా పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు.పెన్షన్లు, రేషన్ కార్డుల కోసం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న పేద ప్రజల నిరీక్షణకు ప్రజా ప్రభుత్వం కృషి చేసిందన్నారు.గత పదేళ్ల పాలనలో కొత్త పెన్షన్లు, రేషన్ కార్డుల కోసం ఎదురుచూసిన ప్రజలకు ఇప్పుడు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం అని పేర్కొన్నారు.రాష్ట్రంలోని పేద కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించాలనే సంకల్పంతో రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం అందించడం జరుగుతుందన్నారు. రహదారులన్నింటినీ అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తున్నాం.ఈ నెల 19న ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించబోతున్నాం. పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశం అని అన్నారు.మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. దశలవారీగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం అని పేర్కొన్నారు.పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. నూతన ఇళ్లలో దీపావళి పండుగ చేసుకున్నాం.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలన్నదే



ప్రజా ప్రభుత్వ లక్ష్యం. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు, ఆదుకునే వారు లేని అభాగ్యులు ప్రభుత్వ సహాయం కోసం ఇబ్బందులు పడకూడదన్నదే మా సంకల్పం.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్, మండల పిఎసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి, మార్కెట్ వైస్ చైర్మన్ సయ్యద్ అయ్యుబ్, మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ రాములు, పట్టణ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి అశోక్, కౌన్సిలర్లు యూసుఫ్, ఎజాజ్, కోఆప్షన్ సభ్యులు ఆంజనేయులు, ఆనంద్, పిఎసిఎస్ సభ్యులు చిన్న నరసింహులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటరామిరెడ్డి, సర్పంచ్ మహేష్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముస్తఫా, కాంగ్రెస్ నాయకులు సర్వర్, మల్లేష్, రవికాంత్ రెడ్డి,నాగవర్ధన్, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

## మండల సర్పంచుల ఫోరం నూతన కమిటీకి అభినందనలు తెలిపిన రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

**విశ్వంభర,సూర్యాపేట:** సూర్యాపేట పట్టణంలోని వైట్ హౌస్‌లో నల్లగొండ- -ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల శాసనమండలి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తూముల భుజంగరావు ఆధ్వర్యంలో



నూతనంగా ఎన్నికైన మండల సర్పంచుల ఫోరం కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేస్తూ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల పాత్ర ఎంతో కీలకమని, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుంటూ, గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలని, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నూతన బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరికీ మంచి విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు(గాజులమల్కాపురం) సర్పంచ్ నాతాల వెంకటరెడ్డిప్రధాన కార్యదర్శిఇటుకల శ్రీనుఉపాధ్యక్షులు ముత్తినేని శ్రీను, భూక్య జామా నాయక్, ఒగ్గు రవికార్యదర్శిపొనుగంటి నరేందర్ నాయుడుకోశాధికారి ధారావత్ కవిత రవీందర్ నాయక్ లు ఉన్నారు.వీరి వెంట లింగాల సర్పంచ్ గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్ రెడ్డి, గూడెపుకుంట లచ్చి రామ్ నాయక్, ధూపహాడ్ నన్నెపంగా కమలమ్మ, మహమ్మదాపురం కొండేటి మౌనిక పవన్, సింగారెడ్డిపాలెం ఒగ్గు కిరణ్, చిన్న గారెకుంట వసంత శ్రీనివాస్, చిన్న సీతారాం తండా చందూలాల్, పొట్లపహాడ్ మేకపోతుల లింగయ్య, మొరసకుంట హుస్సేన్, అనాజిపురం అనుములపూరి నాగయ్య, తంగేళ్లగూడెం వెంకటేశ్వర్లు, అనంతారం శోభ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పాత పెన్షన్ హామీ అమలుకు ఉద్యోగుల ధర్మదీక్ష




విశ్వంభర, ముషీరాబాద్ : పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన వేలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు మంగళవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో సామూహిక సెలవులతో ధర్మదీక్ష చేపట్టారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన వెంటనే సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని వరంగల్ సభలో ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలన్నారు. సీపీఎస్ రద్దు కమిటీలో తమ సంఘానికి ప్రాతినిధ్యం కల్పించాలని, పదవీ విరమణ పొందిన సీపీఎస్ ఉద్యోగులకూ ఆరోగ్య పథకం వర్తింపజేయాలని కోరారు. ఉద్యోగుల కరువు భత్యం బకాయిలను ఏకమొత్తంగా నగదు రూపంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్, నరేష్ గౌడ్, శ్రావణ్ కుమార్, హరేందర్‌రావు, మల్లికార్జున్, బషీర్, రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

## శివమ్‌లో సత్యసాయి బాబా జన్మదిన వేడుకలు

విశ్వంభర, విద్యానగర్ :భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 101వ జయంతి వేడుకల్లో భాగంగా విద్యానగర్‌లోని శివమ్ మందిరంలో మంగళవారం పల్లకీ సేవ నిర్వహించారు. హైదరాబాద్ జిల్లాలోని 16 సమితుల ఆధ్వర్యంలో పుష్పాలతో అలంకరించిన పల్లకీలతో శివమ్ పరిసర వీధుల్లో ఊరేగింపు చేపట్టారు. సాయి నామస్మరణ, భజనలతో ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎ. మల్లేశ్వరరావు ఊరేగింపును ప్రారంభించి ప్రశాంతి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం స్వామివారికి, సమితుల కన్వీనర్లు పల్లకీలలోని బాబా విగ్రహాలకు మంగళహారతులు సమర్పించారు. కార్యక్రమంలో 16 సమితుల సభ్యులు, సేవాదళ్, మహిళా విభాగం, యువజన విభాగం సభ్యులు పాల్గొన్నారు.

## 609 మందికి నూతన చేయూత పింఛన్లు.. మంజూరు పత్రాలు పంపిణీ



**విశ్వంభర, గుండాల:**యాదాద్రి-భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని వాసవి గార్డెన్‌లో నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా గుండాల మండలానికి చెందిన అర్హులైన 609 మంది లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితర అర్హులైన పేదలకు చేయూత పింఛన్లు ఆర్థిక భరోసాను కల్పిస్తాయని పేర్కొన్నారు. పేదల సంక్షేమం, ఆర్థిక భద్రత, ఆత్మగౌరవమే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, మోత్కూరు మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమలా వెంకటేశ్వర్లు, గుండాల పీ ఏ సీ ఎస్ చైర్మన్ అండెం సంజీవరెడ్డి, గుండాల సర్పంచ్ దేవరబోయిన ఐలయ్య, మాజీ ఎంపీపీ ద్వాపకృష్ణారెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్, లింగాల బిక్షపతి, పొడిచేటి వెంకన్న ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గం చలో ఢిల్లీకి కదలాలి

**విశ్వంభర, రాజన్న సిరిసిల్ల:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ కార్మిక చట్టాలు హక్కులను కాపాడుకోవడంలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యం లో డిసెంబర్ 1, 2, 3 తేదీలలో చేపట్టనున్న చలో ఢిల్లీ పార్ల మెంటు ముట్టడి కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఈరోజు బి.వై. నగర్ లోని కామ్రేడ్.. అమృతలాల్ శుక్లా కార్మిక భవన్ ,సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారుఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్య క్షులు ఎగమంటి ఎల్లారెడ్డి , కార్యదర్శి కోడం రమణ గార్లు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు ప్రయోజనం చేకూర్చడం కోసం కార్మిక వర్గం పోరాడి సాధించుకునే 29 కార్మిక చట్టాలను మార్చి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులను పెట్టుబడిదా రులకు కట్టు బానిసలుగా మారుస్తుందని మండిపడ్డారుకార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు , హక్కులను పరిరక్షించుకోవడమే లక్ష్యంగా కార్ ఇంకా వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని , కార్మికులందరికీ కనీస వేతనం అమలు చేయాలని , ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్లతో సీఐటీయూ ఆధ్వర్యంలో లక్షలాదిమంది కార్మికులతో డిసెంబర్ 1, 2, 3 తేదీలలో చలో ఢిల్లీ , పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు.కార్మిక చట్టాలను రక్షించుకోవడం కోసం హక్కులను కాపాడుకోవడం కోసం జరుగుతున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు , కష్టజీవులు భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు సూరం పద్మ , అన్నల్దాస్ గణేష్ , ఎలిగేటి రాజశేఖర్ , మిట్టపెల్లి రాజమల్లు , సిరిమల్ల సత్యం , గోవిందు లక్ష్మణ్ , భాస శ్రీధర్ సందుపట్ల పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ వెండి వరఖ్ తయారీ కేంద్రాలపై దాడులు.. నాలుగు కేసులు



**విశ్వంభర, హైదరాబాద్ :**హైదరాబాద్ పాతబస్తీలో నకిలీ వెండి వరఖ్‌లు, ఫ్లేక్స్ తయారు చేస్తున్న నాలుగు కేంద్రాలపై కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్ పోలీ సులు మంగళవారం దాడులు నిర్వహించారు. చార్మినార్, పంచ్ మొహల్లా, ఫలక్‌నుమా ప్రాంతాల్లో చేపట్టిన ఈ దాడుల్లో 49 బండిళ్ల అల్యూమినియం రేకులు, నకిలీ సిల్వర్ ఫ్లేక్స్, ఖివామ్, పొగాకు, ఇతర కల్తీ ముడిసరుకులు, తయారీ యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఇత్తెహాద్ వరఖ్ షాప్, యుటిసి సిల్వర్ లీఫ్స్, ఎం.ఎ. మెట్రో వరఖ్ షాప్, తారా యూనిట్ల యజమానులపై నాలుగు కేసులు నమోదు చేశారు. ఎలాంటి ఆహార భద్రతా లైసెన్సులు లేకుండా అసలైన వెండికి బదులుగా అల్యూ వి ినియంతో వరఖ్‌లు తయారు చేసి, మిఠాయిలు, బేకరీలు, పాన్ షాపులకు సరఫరా చేస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. పండుగల డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని నకిలీ ఉత్పత్తులను స్వచ్ఛమైన వెండిగా నమ్మిస్తూ తెలంగాణ వ్యాప్తంగా విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆహారంలో వినియోగించే వెండి రేకుల్లో 99.9 శాతం స్వచ్ఛత ఉండాలని, అల్యూమినియం ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి హానికరమని తెలిపారు. నిందితులపై భారతీయ న్యాయ సంహితలోని 318(4), 110 సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు హైదరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ మహేష్ మురళీధర్ భగవత్ వెల్లడించారు.

## అర్వపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ కె.నరసింహ



**విశ్వంభర,సూర్యాపేట:** అర్వపల్లి పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ నరసింహ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న వివిధ రికార్డులు, సిబ్బంది విధులు, పెట్రోలింగ్ నిర్వహణ, కేసుల పురోగతి తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సంద ర్భం గా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలని, కేసుల నమోదు విషయంలో ఎలాంటి జాప్యం చేయరాదని సూచించారు. బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా ప్రాథమిక విచారణ ను వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రజలకు భరోసా కల్పిస్తూ వారి భద్రతకు ప్రాధాన్యతనిస్తూ పోలీసులు నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మండల పరిధిలో అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని, ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. అలాగే పాత నేరస్థులు